జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్గొండ

సూర్యపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం 21 సెప్టెంబర్ 2026 పేజీలు:13






## ప్రజలందరిపై ఆ విఘ్నేశ్వరుడి అనుగ్రహం ఉండాలి

- దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ ఆకాంక్ష'

- జై శ్రీరామ్ యూత్ కమిటీ' గణనాథుడిని దర్శించుకున్న కిషన్ నాయక్

2



## 8 గంటలే కరెంటు సరఫరా...

# ఎండుతున్న పైర్లు

- అన్నదాతలకు తప్పని అవస్థలు
- నిత్యం కరెంటు కోతలు జనం విలవిల
- అధికారులు స్పందించాలని అంటున్న రైతులు వినియోగదారులు
- వానలు లేక కరెంటు రాక

ఆలేరు

సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి)

వానలు పడక అన్నదాతలకు కన్నీరు కరువవుతుంది. ఖరీఫ్ పంట ఆరంభం నుంచి వర్షా బావ పరిస్థితులు ఎల్ నీఓ ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటి పోగా మరోవైపు విద్యుత్ కోతలు రైతుల ఆశలను నిలువుగా దహించి వేస్తున్నాయి. ప్రభుత్వం 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని ప్రకటన గుప్పిస్తున్న క్షేత్రస్థాయిలో మాత్రం వ్యవసాయ బోర్లకు కేవలం ఎనిమిది గంటలే త్రీ పేస్ కరెంటు అందుతుండడంతో వరి పంట పొలాలు కళ్ళముందే ఎండిపోతున్నాయి. పెట్టిన పెట్టుబడులు రాక ఆరుతడి నీరు అందక దిగుబడి పడిపోయే ప్రమాదం ముంచుకు రావడంతో రైతులు తీవ్ర చెందుతూ ఆందోళన బాట పట్టింది. మరోవైపు పట్టణ గ్రామాలలో తరచుగా ట్రిప్పింగులు, లో వోల్టేజీలు , సమస్యలతో గృహ వినియోగదారులు చిరు వ్యాపారులు నానా అవస్థలు పడుతున్నారు. సెప్టెంబర్ వచ్చిన రైతులు ఆశించిన స్థాయిలో వర్షాలు పడకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. పంటలను కాపాడుకునేందుకు బోరు బావులపై ఆధార పడదామంటే నిత్యం విద్యుత్ సరఫరాలో అంతరాయం కోతలు వెలువడుతున్నాయి.

మిగతా 2 లో

## రేవంత్ రెడ్డి పై హరీశ రావు

# ఘాటు విమర్శలు



- రైతులకు కరెంట్, రుణమాఫీ, హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ మంత్రి
- కాంగ్రెస్ పాలనతో రైతులు, అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్ రావు ఆరోపణ
- రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వాలని డిమాండ్
- రుణమాఫీ, రైతుబంధు, పెన్షన్లు, మహిళల హామీలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హరీశ్ రావు
- మోటకొండూరు సబ్‌స్టేషన్‌లో లాగ్‌బుక్ మాయం చేయడంపై ఆగ్రహం
- ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ సబ్‌స్టేషన్ల వద్దకు వచ్చి రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్
- 22ఏ నిషేధిత భూముల జాబితాపై ప్రభుత్వాన్ని నిలదీత
- మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని వ్యాఖ్య
- కాంగ్రెస్ హామీలు అమలయ్యే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని వెల్లడి

02

# ప్రజలందరిపై ఆ విఘ్నేశ్వరుడి అనుగ్రహం ఉండాలి

మొదటిపేజీ తరువాయి

**దేవరకొండ, సెప్టెంబర్ 20, (ప్రజా జ్యోతి) :**

విఘ్నాలను తొలగించి, ఆయురారోగ్యాలు, విజయాలను ప్రసాదించే వినాయకుడి దివ్య అనుగ్రహం ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ ఆకాంక్షించారు. ఆదివారం దేవరకొండ పురపాలక పరిధిలోని 18వ వార్డులో 'జై శ్రీరామ్ యూత్ కమిటీ' ఆధ్వర్యంలో వేడుకగా కొలువుదీర్చిన మహా గణపతిని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ప్రజలకు, యూత్ కమిటీ సభ్యులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. హాజరైన ప్రముఖులు:ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల పార్టీ అధ్యక్షుడు వల్లపు రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రేవినేని ముత్యాలరావు, సర్పంచులు కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆడెపు నగేష్, రైనబోయిన శ్రీను, 18వ వార్డు కౌన్సిలర్ వేరమోని అంజి గౌడ్, నాయకులు పొట్ట మురళి, హరిదాస్, జై శ్రీరామ్ యూత్ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 8 గంటలే కరెంటు సరఫరా... ఎండుతున్న పైర్లు

మొదటిపేజీ తరువాయి







దీంతో ఆలేరు పట్టణంతోపాటు గ్రామాలలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రభుత్వం నిరంతర విద్యుత్ ఇస్తున్నామని చెబుతున్న క్షేత్రస్థాయిలో మాత్రం వ్యవసాయ బోరుబావులకు నిత్యం 7 నుండి 8 గంటల కరెంటు వస్తుందని రైతులు ఆవేదన తో బాధ వెలుబుచున్నారు.

**ఎండిపోతున్న పైర్లు.. దిగు బడుపై ఆందోళన**

వర్షాధారంపై ఆధారపడి ఆలేరు మండలంలో వరి కంది పత్తి మొక్కజొన్న తదితర పంటలను రైతులు ఎక్కువగా సాగు చేస్తారు. సాగుబడి ఖర్చులు పెరిగిపోయిన ప్రస్తుత తరుణంలో వరి కలుపు దశలో ఉండగా నీరు అందగా పంటలు కళ్ళముందే ఎండిపోతున్నాయి. నిర్ణీత సమయంలో కరెంటు రాకపోవడం వచ్చిన తరచూ ట్రిప్పింగ్ అవడం లో వోల్టేజ్ సమస్యల కారణంగా మోటర్లు పనిచేయక ఆరుతడి నీటికే అందాల్సి వస్తుందని దీనివల్ల దిగుబడులు భారీగా పడిపోతాయని రైతులు వాపోతున్నారు. సరఫర సరిగా లేకపోవడంతో కొలనుపాక టంగుటూరు గ్రామాల రైతులు చేపట్టిన రాస్తారోకో ఇక్కడి సమస్య తీవ్రతకు అద్దం పడుతుంది.రోజుకు 10 నుండి 20 సార్లు విద్యుత్ సరఫరా నిలిపివేత పట్టణంతోపాటు గ్రామాలలో విద్యుత్ కోతలు విపరీతంగా ఉన్నాయి. రోజుకు 10 నుండి 20 సార్లు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ప్రజలు రైతులు అధికారులకు ఫోన్ చేస్తే లైను క్లియరెన్స్ లేదు అని సాకు చెబుతున్నారు. ఎల్సి పేరుతో గంటల తరబడి జాప్యం చేస్తున్నారని మండిపడుతున్నారు. రాత్రి వేళలో విద్యుత్ నిలిపివేయడంతో ఉక్కపోతతో చిన్నపిల్లలు వృద్ధులు అల్లాడిపోతున్నారు. సమాచారం లేకుండా కోతలు విధించడంతో చిరు వ్యాపారులు సైతం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర మరమతులు ఉంటే ముందే సమాచారం ఇవ్వాలని రైతులు వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**18 గంటలు త్రీఫేస్ కరెంటు అందించాలి రైతు సంఘం ఆలేరు మండల అధ్యక్షులు పిక్క గణేష్**

ఎలినీనో ప్రభావం వల్ల పంటలు మొత్తం ఎండిపోతున్నాయి. గత ప్రభుత్వం 18 గంటల త్రీఫేస్ కరెంటు ఇవ్వడంతో వరి పంట లు రైతులు విస్తీర్ణం ఎక్కువ చేశారు. గతంలో వర్షాలు ఉండడం వల్ల నీరు అధికంగా ఉండి పంటలు బాగా పండాయి. ఈ సంవత్సరం ఎల్ నీ ఓ ప్రభావం ఎక్కువగా ఉండడం దానికి తోడు కరెంటు లేకపోవడం వల్ల పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గతంలో లాగా 18 గంటల కరెంటు త్రీఫేస్ ఇవ్వాలని రైతులు కోరుకుంటున్నారు

# రేవంత్ రెడ్డి పై హరీశ్ రావు ఘాటు విమర్శలు

మొదటిపేజీ తరువాయి

**ఆలేరు, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని మోటకొండూరు మండల కేంద్రంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. డా. బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిరబోయిన మల్లేష్ యాదవ్, వేణు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి హరీశ్ రావు పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం అనేక సర్వేలు జరుగుతున్నాయని, కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని ఆయన అన్నారు. కేసీఆర్ పాలన రైతు పాలనగా ఉంటే, ప్రస్తుత ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. గతంలో 24 గంటల విద్యుత్ అందితే ప్రస్తుతం రైతులకు ఆరు, ఏడు గంటల కరెంట్ కూడా సక్రమంగా రావడం లేదని ఆరోపించారు. తరచూ ట్రిప్పులు, తక్కువ వోల్టేజ్‌తో రైతులు మోటార్లను పంచుకుని పంటలకు నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

**రైతుబంధు, రుణమాఫీపై విమర్శలు**

రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని హరీశ్ రావు ఆరోపించారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు అందించిందని గుర్తుచేశారు. రుణమాఫీపై ఇచ్చిన హామీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని, యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. యూరియా కోసం రైతులు క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఎరువుల విషయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పంటలకు అవసరమైన విద్యుత్, సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.




**మోటకొండూరు సబ్‌స్టేషన్‌లో లాగ్‌బుక్‌పై ఆగ్రహం**

రైతులకు వాస్తవంగా ఎన్ని గంటల విద్యుత్ సరఫరా అవుతుందో తెలుసుకునేందుకు మోటకొండూరు సబ్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు హరీశ్ రావు తెలిపారు. అయితే సబ్‌స్టేషన్‌లో లాగ్‌బుక్ కనిపించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంట్ ఎప్పుడు వచ్చింది, ఎప్పుడు నిలిచిపోయింది, ఎన్ని సార్లు ట్రిప్ అయింది, రైతులకు ఎన్ని గంటలు త్రీ ఫేజ్ విద్యుత్ అందింది వంటి వివరాలు లాగ్‌బుక్‌లో నమోదు చేయడం సాధారణ ప్రక్రియ అని అన్నారు. లాగ్‌బుక్ లేకపోవడంపై విద్యుత్ అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా 24 గంటల విద్యుత్ ఇస్తుంటే సబ్‌స్టేషన్ లాగ్‌బుక్ చూపించడానికి భయమెందుకని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ సబ్‌స్టేషన్ల వద్దకు వచ్చి రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని కోరారు.

**'తెలంగాణకు కన్నీళ్లు.. ఆంధ్రాకు నీళ్లు'**

కృష్ణా నదిలో నీరు ఉన్నప్పటికీ పలు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. ఆంధ్రా ప్రాంతానికి నీళ్లు వెళ్తుంటే తెలంగాణ రైతులకు మాత్రం ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని, ప్రభుత్వ వైఫల్యం వల్ల ఏర్పడిన పరిస్థితి అని విమర్శించారు. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉన్నప్పటికీ రైతులకు సరిపడా కరెంట్ అందడం లేదని ఆరోపించారు.

**22ఏ భూములపై ప్రభుత్వాన్ని నిలదీత**

మోటకొండూరు, ఆలేరు, భువనగిరి ప్రాంతాల్లో పేదలు, రైతులకు సంబంధించిన భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల వారి ఆస్తుల విలువ దెబ్బతింటోందని హరీశ్ రావు ఆరోపించారు. భూముల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# సుంకరి కేసయ్య మృతికి కాంగ్రెస్ నాయకుల నివాళి

**నల్లగొండ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నకిరేకల్ నియోజకవర్గం కేతేపల్లి మండలం బొప్పారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ సుంకరి కేసయ్య మృతి చెందారు. ఆయన తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకరి జనార్ధన్ తండ్రి. కేసయ్య మృతదేహానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చల్ల జీవన్ రెడ్డి, బొప్పారం గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు కుంభం శివయ్య, కేతేపల్లి మాజీ ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, నకిరేకల్ మాజీ మార్కెట్ డైరెక్టర్ కప్పల సైదులు, కోట్ల బాబు, సర్పంచ్ చింత వెంకన్న, ఏర్పుల చౌడయ్య, సుధాకర్ రెడ్డి, ఆదాసు వెంకన్న, అక్కనపల్లి సోమన్న తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



# ఇద్దమ్మ తల్లి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలి

## దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్





**పి ఏ పల్లి, సెప్టెంబర్ 20, (ప్రజా జ్యోతి) :**

ప్రతి ఒక్కరూ ఇద్దమ్మ తల్లి అనుగ్రహం పొందాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం పీ ఏ పల్లి మండలం వద్దిపట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఇద్దమ్మ తల్లి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. వద్దిపట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన అమ్మవారి దేవాలయ ప్రాంగణం నిత్యం ఆధ్యాత్మిక శోభతో విలసిల్లాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలందరికీ ఇద్దమ్మ తల్లి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆయన అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేతావత్ భీల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, స్థానిక సర్పంచ్ రైనబోయిన శ్రీను, రెటీనేని ముత్యపు రావు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి పరమేష్, గుడిపల్లి సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, దుగ్యాల సర్పంచ్ నగేష్, పడమటితండ సర్పంచ్ రమావత్ కిషన్ నాయక్, అర్వపల్లి నర్సింహ, మద సుధాకర్ గౌడ్, బొడ్డుపల్లి మహేందర్, గోలి గిరి, శ్రీను నాయక్, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పి.ఏ. పల్లి గణేష్ ఉత్సవ సమితికి రూ. 10,000 విరాళం

## అందించిన బిఆర్ఎస్ నాయకులు వడ్త్యా రమేష్

**పి ఏ పల్లి, సెప్టెంబర్ 20,( ప్రజా జ్యోతి) :**



దేవరకొండ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు వడ్త్యా రమేష్ పి.ఏ. పల్లి మండల కేంద్రానికి చెందిన గణేష్ ఉత్సవ సమితికి రూ. 10,000 (పది వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని విరాళంగా అందజేశారు. ఈ రోజు దేవరకొండలోని వడ్త్యా రమేష్ నివాసంలో పి.ఏ. పల్లి గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాల నిర్వహణ గురించి చర్చించిన కమిటీ సభ్యులు, వడ్త్యా రమేష్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఉత్సవాల విజయవంతం కొరకు రమేష్ తన వంతు సహాయంగా రూ. 10,000 నగదును కమిటీ ప్రతినిధులకు హస్తగతం చేశారు. భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఇలాంటి ఉత్సవాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఘనపురం శంకర్, అజ్మాపురం మాజీ సర్పంచ్ రామకృష్ణ, ఉత్సవ కమిటీ సభ్యులు పేర్ల రవి, కోటేష్, మణిపాల్, అనిల్, సంకటి రాంబాబు, అజయ్, మదన్, నరేష్, అన్వేష్, రాంబాబు, ప్రవీణ్, అనిల్ మరియు ఇతర ముఖ్య నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# పరెడ్డిగూడెంలో వైభవంగా గణపతి పూజలు

## - భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామస్థులు

**గరిడేపల్లి,సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):**

పరెడ్డిగూడెంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబటి బాల్‌రెడ్డిసావిత్రమ్మ దంపతులు,లక్కమల్ల రాములు సైదమ్మ దంపతులతో పాటు ఉపేందర్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధూప దీప నైవేద్యాలు సమర్పించి గ్రామాభివృద్ధి, ప్రజలందరి సుఖసంతోషాలు,ఆయురారో గ్యాల కోసం ప్రార్థించారు. ఫ్రెండ్స్ యూత్ కమిటీ ప్రతినిధులు అనంతు వీరబాబు,నర్సింగ్ బాలకృష్ణ,అనంతు సాయి, నర్సింగ్ విజయ్‌కృష్ణతో పాటు అనంతు వీరబాబు కుటుంబ సభ్యులు,పిల్లలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవా ల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా యూత్ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



# అన్నదానం భక్తులకు మహా ప్రసాదం

**గరిడేపల్లి,సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):**



గణేష్ నవరాత్రుల సందర్భంగా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని సుభాష్ నగర్ గ్రామంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు,గ్రామ ప్రజలకు నిర్వాహకులు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. వినాయకుడి ఆశీస్సులు గ్రామ ప్రజలం దరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శిం చుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. దీంతో సుభాష్‌నగర్‌లో పండుగ సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో అవిరబోయి న వీరస్వామి,నంద్యాల సత్యనారాయ ణ రెడ్డి,గోళ్ళ వీరస్వామి,అక్కినేపల్లి శివ, నంద్యాల వెంకట్ రెడ్డి,వీరబాబు, నాగయ్య,శ్రీను,అనంతరెడ్డి,సుభాష్ నగర్ యూత్, నిర్వాహకులు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఆర్ఎంపిల నయూదందా

## - పల్లెప్రజల ప్రాణాలతో శంకర్ దాదాల చెలగాటం






**చింతపల్లి సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి)**

సరైన అర్హత లేకున్నా గ్రామాల్లో వైద్యం అందిస్తున్న నకిలీ డాక్టర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు.గ్రామాల నుండి ఒక్కోసమయంలో సరైన రవాణాసౌకర్యం లేక నకిలీ శంకర్ దాదాల దగ్గరనే ప్రజలు వైద్యం చేయించుకుంటున్నారు.కేవలం కంపౌండర్లుగా పనిచేసిన అనుభవంతోనే గ్రామాల్లో క్లినిక్ లు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో అడుకుంటున్నారు. చింతపల్లి మండలంలోని పలు గ్రామాలల్లో ఎలాంటి వైద్య అర్హత లేకుండా చిన్నపాటి దవాఖానలను తలపించేలా క్లినిక్ లను ఏర్పాటు చేసుకొని ప్రజలకు వైద్యం అందించడంతో తీవ్ర విమర్శలకు దారితీస్తుంది.ఈ నకిలీ వైద్యులు అవసరం లేని సందర్భాల్లో అధిక మోతాదులో యాంటీబయోటిక్స్,స్టెరాయిడ్స్ వాడుతూ ప్రజల బ్రతుకుల మీద మట్టి జల్లుతూ వారి జేబులు నింపుకుంటున్నారు.ప్రజారోగ్యానికి హాని కలిగించే ఈ చర్యలు అత్యంత ప్రమాదకారమని అధికారులు హెచ్చరిస్తున్న దళారి దాదాల ఆగడాలకు అంతేలేదు.టిజి ఎంసి అధికారులు స్పష్టంచేసే విషయం ఏమిటంటే (ఆర్.ఎం.పి,పి.ఏంపి)లకు అల్లోపతి వైద్యం చేసే అర్హత లేదని,ఇంజక్షన్ లు వేయడం, సెలైన్స్ పెట్టడం,ల్యాబ్స్ టెస్టులు చేయడం,బెడ్స్ ఏర్పాటు చేయడం వీరి పరిధిలోకి రావని హెచ్చరిస్తున్న నకిలీ డాక్టర్ల ఆగడాలకు అవధులు లేకుండా పోయింది.గ్రామీణ ప్రాంతంలో సేవముసుగులో కొంతమంది కేటుగాళ్ళు అత్యవసర వైద్యం అందిస్తున్నామంటూ 70 నుండి 80 శాతం వరకు గ్రామాల్లో తిష్టవేసి వైద్యం అందిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు.దగ్గు,దమ్ము,జ్వరం,జలుబు,శరీర నొప్పులు..సమస్య ఏదైనా సరే వెంటనే చికిత్స అందిస్తారు.స్టెరాయిడ్స్,పేయిన్ కిల్లర్స్ ఇచ్చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు.చింతపల్లి మండలంలోని నకిలీ డాక్టర్లకు కొదవలేదు.చాలా చోట్ల ఇంటర్ ఫెయిల్ అయ్యి 10వ తరగతి వరకు చదివిన వారుకూడ వైద్యుల అవతారం ఎత్తినట్లు ప్రచారం జరుగుతోంది.

**నకిలీ శంకర్ దాదా ఎం.బి.బి.ఎస్(డాక్టర్ల)ల గురించి మరింత సమాచారం మరో కథనంలో**

# ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన





**మునగాల సెప్టెంబర్20 (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా సర్పంచ్ ఆధ్వర్యంలో, ప్రముఖ వైద్యులు డా. రామయ్య సహకారంతో గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన లభించింది. గ్రామానికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో శిబిరానికి హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు.ఈ సందర్భంగా శిబిరంలో ప్రజలకు ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి వైద్యుల సూచన మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించి, వ్యాధుల నివారణ, ఆరోగ్య పరిరక్షణపై తగిన సూచనలు, సలహాలు అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు సహకరించిన డా. రామయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహణ పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## చిన్నారి వామిక రెడ్డిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, సెప్టెంబర్ 20, (ప్రజా జ్యోతి) :**

ముర్పునుంతల గ్రామానికి చెందిన వీరారెడ్డి మనవరాలు, శ్యామ్ రెడ్డి కుమార్తె చిన్నారి వామిక రెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకలు చందంపేట మండలంలోని పోలేపల్లి గేట్ వద్ద గల ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన చిన్నారి వామిక రెడ్డి శాలువా కప్పి, ఆశీర్వదించారు. పాప నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్, రెటీనేని ముత్యపు రావు, రమావత్ మోహన్ కృష్ణ తదితరులు పాల్గొని చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



# రైతులకు కరెంటు ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం!

## – నాణ్యమైన విద్యుత్ ఇవ్వకపోతే జాతీయ రహదారులు స్తంభింపజేస్తాం

## – మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హెచ్చరిక

**నడిగూడెం, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి:**

రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిం చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫల మైందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆరో పించారు. నడిగూడెం మండలం కరివిరాల గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్ కోతలకు నిరసనగా రైతులతో కలిసి ఆయన ధర్నా నిర్వహించారు.ఈ సంద ర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లా డుతూ.. వ్యవసాయానికి సరిపడా నాణ్యమైన విద్యుత్ అందక బోర్లు, బావుల కింద సాగు చేస్తున్న రైతుల పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం సమస్య పరిష్కారంపై తగిన దృష్టి సారించడం లేదని విమర్శించారు.విద్యుత్ సమస్యకు అధికారులను బాధ్యులను చేస్తూ ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి వ్యవసాయానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు.“రైతులు కన్నీరు పెడుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. దున్నపోతు మీద వర్షం పడ్డట్టుగా ప్రభుత్వ తీరు ఉంది” అంటూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.అలాగే 22ఏ పేరుతో వ్యవసాయ భూముల సమస్యలను మరింత జటిలం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టకుండా రైతుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులకు వెంటనే నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని మల్లయ్య యాదవ్ హెచ్చరించారు. అవసరమైతే జాతీయ రహదారులను స్తంభింపజేయడంతో పాటు విద్యుత్ సబ్‌స్టేషన్ల ముట్టడి చేపడతామని స్పష్టం చేశారు. రైతుల పక్షాన తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.పాల్గొన్న నాయకులుఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి, మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతల ఆంజనేయులు, గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి, కరివిరాల సర్పంచ్ మారోజు పార్వతమ్మ, మాజీ జడ్పీటీసీ ఉపేందర్, విద్యార్థి విభాగం నాయకుడు వీరబాబు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ మెంబర్లు, మాజీ సర్పంచులు, నాయకులు కలకొండ ఉపేందర్ గార్లపాటి కల్ రెడ్డి, గంజి కళావతి రాంరెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు..








## బి స్మార్ట్ మహిళా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలుగా తీగల జయలక్ష్మి

**భువనగిరి,సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి)**

బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ యాదాద్రి, భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా ప్రెసిడెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్ పర్సన్ తీగల జయలక్ష్మి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో వారిని ఏకగ్రీవ ఎన్నుకున్నారు అనంతరం వారికి ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా.పగిడాల జలంధర్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల సమస్యలు పరిష్కారానికి బి స్మార్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.మా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా మండల కమిటీకి,వివిధ పాఠశాలల చెందిన కరస్పాండెంట్లకు ధన్యవాదాలు తెలిపారు.వారిని పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు, కోశాధికారి ప్రభాకర్ రెడ్డి, దశరథ,వివిధ పాఠశాలలకు చెందిన కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# వైకల్యం శరీరానికే సేవా సంకల్పానికి కాదు!

### – అత్యధిక సార్లు రక్తదానం చేసిన

## బత్తుల మధుసూదన్ కు 'బెస్ట్ బ్లడ్ డొనేషన్' అవార్డు

**తుంగతుర్తి, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):**



రక్తదాన సేవల్లో విశేషంగా సేవలందిస్తున్న నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బత్తుల మధుసూదన్ కు అరుదైన గౌరవం దక్కింది. భారత్ రక్తదాన సేవా మిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు బెస్ట్ బ్లడ్ డొనేషన్ అవార్డు ను అందజేశారు.అత్యవసర సమయాల్లో రక్తం అవసరమైన వారికి అండగా నిలుస్తూ, రక్తదానం ప్రాధాన్యత పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మధుసూదన్ చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చు నే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చేస్తున్న కృషిని అభినందించారు.ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ... రక్తదానం చేయడం ద్వారా ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం లభిస్తుందని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. రక్తదానం పై ఉన్న అపోహలను తొలగించి యువతను సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.మా గ్రామానికి చెందిన యువకునికి రక్తదాన సేవకు గుర్తింపుగా అవార్డు లభించడం పై గ్రామస్థులు, స్నేహితులు, సేవా సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ మధుసూదన్ ను అభినందించారు. భవిష్యత్‌లోనూ మరిన్ని రక్తదాన సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలని ఆకాంక్షించారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న కుంచం గిరికి

## చిన్ననాటి మిత్రుల ఆపన్నహస్తం



**మల్లేపల్లి, సెప్టెంబర్ 20,(ప్రజాజ్యోతి):**

చింతకుంట్ల గ్రామానికి చెందిన కుంచం గిరి, సన్నాఫ్ వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఆయన చిన్ననాటి మిత్రులు మానవత్వంతో స్పందించారు. గిరి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న మిత్రులంతా కలిసి ఆయనకు అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు.ఈ క్రమంలో చిన్ననాటి మిత్రులందరూ కలిసి రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న గిరికి వైద్య ఖర్చుల విషయంలో కొంతమేరకు సహాయపడాలనే ఉద్దేశంతో ఈ ఆర్థిక సాయం చేసినట్లు మిత్రులు తెలిపారు. చిన్ననాటి నుంచి కలిసి పెరిగిన తమ మిత్రుడు అనారోగ్యానికి గురైన సమయంలో అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ.. కుంచం గిరి త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. అవసరమైన సమయంలో తోటి మిత్రులకు అండగా నిలవడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవచ్చని తెలిపారు. గిరి కుటుంబానికి ధైర్యం కల్పిస్తూ, భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు.చిన్ననాటి మిత్రులు కలిసి రూ.25 వేల ఆర్థిక సాయం అందించడం పట్ల కుంచం గిరి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపద సమయంలో మిత్రులు చూపిన ఆప్యాయత, మానవత్వం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్, అరవింద్, సంతోష్, మణికంఠ, సామ్యూల్, బేబీ, మహేశ్, జగన్, సాయికృష్ణ, మహేందర్, నికిత, వినీష, గిరిబాబు, వెంకటేష్, ప్రకాష్, శివాని, మహేశ్ తదితర చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.



## గణేష్ విగ్రహానికి బిర్లా అనిత ప్రత్యేక పూజలు

**ఆలేరు, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని 1వ వార్డులో శ్రీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి బిర్లా ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి బిర్లా అనిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, ఆలేరు పట్టణ చైర్మన్ శ్రీమతి బీజని బాలమణి భాస్కర్, కౌన్సిలర్ మల్లెల సరిత శ్రీకాంత్, ఆంజనేయులు, జెట్ట నీరజ సిద్ధులు, ఆలేరు పట్టణ మాజీ అధ్యక్షులు ఎజాజ్, ఎం.డి. బాబా పాల్గొన్నారు. అలాగే శ్రీ గణేష్ యూత్ అధ్యక్షులు దొనకొండ కృష్ణ, భోగం రమేష్, మల్యాల మహేష్, దొనకొండ రాజేష్, మద్దెల భాను, మచ్చ మణి, బబ్బురి సిద్దు, రాజేష్, సన్నీ, అఖిల్, లోకేష్, విపిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో జరిగే ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**మునగాల, సెప్టెంబర్20 (ప్రజా జ్యోతి)**

ఈ నెల 28, 29, 30 తేదీల్లో ఖమ్మంలో జరుగు అఖిల భారత రైతు-కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) జాతీయ మహాసభల పోస్టర్ ను కొక్కిరేణి గ్రామంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు-కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) డివిజన్ సహాయ కార్యదర్శి ధరావత్ సైదా, గ్రామ అధ్యక్షులు గడ్డం సైదులు మాట్లాడుతూ అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) నాలుగవ జాతీయ మహాసభల సందర్భంగా ఖమ్మంలో ఈ నెల 28న వేలాది మందితో భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ ప్రదర్శన, బహిరంగ సభలో ప్రజలు, రైతు కూలీలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 29, 30న జరుగు మహాసభల్లో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ఉన్న రైతాంగ సమస్యలు, వ్యవసాయ రంగం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు గురించి చర్చిస్తారు, వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడం, దేశాన్ని రక్షించుకోవడం తదితర అంశాలను ఈ మహాసభలలో చర్చించుకుని భవిష్యత్తు ప్రణాళికను, కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. వ్యవసాయక విప్లవమే ప్రధానంగా ఈ మహాసభలలో చర్చలు జరుగుతయన్నారు. భూమి సమస్య, పట్టాదారు పాసుపుస్తకాల సమస్య, రైతుల రుణమాఫీ, కౌలు రైతుల సమస్యలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం అఖిలభారత రైతు కూలీ సంఘం నిరంతరం పోరాడుతుందన్నారు. ప్రభుత్వ భూములు, ఫారెస్ట్ భూములు, మిగులు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు కల్పించి రైతాంగానికి న్యాయం చేయాలన్నారు. ఈనెల 28, 29, 30 తేదీలలో ఖమ్మంలో జరుగు జాతీయ 4వ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ గ్రామ శాఖ కార్యదర్శి యల్లావుల శివ, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి డి రవి, జిల్లా కమిటీ సభ్యులు పొన్నం బ్రహ్మం, ఏఐకేఎంఎస్ గ్రామ శాఖ సభ్యురాలు బూరగొమ్ముల గోపమ్మ, ధరావత్ అనసూయ, పొన్నం రమాదేవి, తెలిబోయిన మౌనిక, తెలిబోయిన పూజిత తదితరులు పాల్గొన్నారు.



# బైక్ బోల్తా, ఇద్దరికి తీవ్ర గాయాలు

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):**

జాతీయ రహదారి సమీపంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఈరోజు సాయంత్రం ప్రమాదం జరిగింది. ఏపీ 29 ఏఎమ్ 2628 బైక్ పై వెళ్తున్న ఇద్దరు యువకులు రోడ్డుపై ట్రాఫిక్ జామ్ రోడ్డు కిందన పెద్ద గుంతల్లో బైక్ అదుపుతప్పి కింద పడ్డారు.వేగంగా ఉండటం, ట్రాఫిక్ జామ్ లో గుంతలు కనిపించకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఇద్దరికీ తలకు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికపెట్రోల్ బంక్ సిబ్బంది వెంటనే 108 కు సమాచారం ఇచ్చి, క్షతగాత్రులను అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. బైక్ ను ప్రమాద స్థలం పక్కనే ఉంచారు. గాయపడిన వారి వివరాలు ఇంకా తెలియరాలేదు. హైవేపై రోడ్డు ఇరు వైపుల గుంతలని మట్టి తో పూడ్చాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.






# రాష్ట్ర కబడ్డీ పోటీలకు జిల్లా జట్లు ఎంపిక

## - ఆలేరు క్రీడా మైదానంలో ప్రతిభ ఆధారంగా క్రీడాకారుల ఎంపిక

## - క్రీడా దుస్తులు అందజేసిన బిర్లా ఫౌండేషన్





**ఆలేరు, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):**

ఆలేరు క్రీడా మైదానంలో బిర్లా ఫౌండేషన్ సౌజన్యంతో ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. సబ్‌జూనియర్ బాలికల విభాగంలో 122 మంది, జూనియర్ బాలుర విభాగంలో 115 మంది క్రీడాకారులు ఎంపికల్లో పాల్గొన్నారు. క్రీడాకారుల ప్రతిభ ఆధారంగా సబ్‌జూనియర్ బాలికల విభాగంలో 14 మందిని, జూనియర్ బాలుర విభాగంలో 14 మందిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 26 నుంచి 29 వరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా తరఫున పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు బిర్లా ఫౌండేషన్ సౌజన్యంతో ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి బిర్లా అనిత ఐలయ్య క్రీడా దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఆలేరు మున్సిపల్ చైర్‌పర్సన్ బిజగాని బాలమణి భాస్కర్, కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ములుగు జిల్లా బీజేపీ ఇన్‌చార్జి బుర్ర మహేందర్ యాదవ్, వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు పాల్గొన్నారు. అలాగే వ్యాయామ ఉపాధ్యాయులు మాదాస్ జోసఫ్, జిల్లా కోశాధికారి గంధం మల్లకుమార్, సహాయ కార్యదర్శి చిందం విజయ్‌కుమార్, డాక్టర్ ఆంజనేయులు, కౌన్సిలర్లు మల్లెల సరిత, జెట్ట నీరజ సిద్దులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ, కాంగ్రెస్ నాయకులు ఎంఏ ఎజాస్, మల్లెల శ్రీకాంత్, పూల చంద్రకుమార్, అచ్చిన సురేందర్, యాట సందీప్, పారానంది రాహుల్ తేజ, మంగళగిరి నరేష్, రిఫరీలు రాకేష్, తెల్ల గౌడ్, మరాఠి రింగసామి, ఆంజనేయులు, క్లబ్ సభ్యులు రవి, ఈశ్వర్, చందు, రేకుల బాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బీరప్ప కురుమ సంఘం అధ్యక్షునిగా పరిదె సతీష్

**ఆలేరు సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి**

శ్రీ బీరప్ప కురుమ సంఘం నూతన కమిటీని ఆదివారం మండలంలోని కొలనుపాకలో ఎన్నిక ద్వారా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా పరిదె సతీష్, ఉపాధ్యక్షులుగా వగ్గు మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా వగ్గు బాలరాజు, సహాయ కార్యదర్శిగా పోతరాజు బలరాం, కోశాధికారిగా చుక్కల బాలయ్య, కార్యవర్గ సభ్యులుగా జన్నె బాలరాజు, వగ్గు శ్రీశైలం, రేగు వెంకటేష్, వగ్గు మల్లేశం, కొడారి శ్రీను, ఐల వెంకటేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ వగ్గు శ్రీశైలం, చల్మోజి బండ వీర మల్లయ్య, వగ్గు సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# క్రషర్ మిల్లులో ఘోర ప్రమాదం... ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన

- బ్లాస్టింగ్ సమయంలో కార్మికుడిపై రాళ్లు.. రెండు కాళ్లకు తీవ్ర గాయాలు

- ఒక కాలు పూర్తిగా నుజ్జునుజ్జు.. మరో కాలు విరగడంతో ఆందోళన

-బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని క్రషర్ మిల్లు వద్ద ధర్నా

**మల్లేపల్లి, సెప్టెంబర్ 20,(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని గజినగర్ గ్రామపంచాయతీ శివారులో ఉన్న క్రషర్ మిల్లులో బ్లాస్టింగ్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు పై నుంచి రాళ్లు పడటంతో ఓ కార్మికుడు తీవ్రంగా గాయపడిన ఘటన చింతకుంట్ల గ్రామ పరిధిలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కున్నపు గిరి, తండ్రి వెంకటయ్య క్రషర్ మిల్లులో పనులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బ్లాస్టింగ్ సమయంలో పై నుంచి ఒక్కసారిగా రాళ్లు పడటంతో గిరికి తీవ్ర గాయాలయ్యాయని పేర్కొన్నారు.రాళ్లు మీద పడటంతో గిరి ఒక కాలు పూర్తిగా నుజ్జునుజ్జు కాగా, మరో కాలు విరిగిపోయిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్రంగా గాయపడిన గిరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అయితే ఆసుపత్రిలో నామమాత్రంగా మాత్రమే చికిత్స అందించారని, మెరుగైన వైద్యం కోసం అవసరమైన చర్యలు తీసుకోలేదని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. ప్రస్తుతం బాధితుడి పరిస్థితిపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదం జరిగిన అనంతరం బాధితుడి కుటుంబ సభ్యులు, బంధువులు క్రషర్ మిల్లు వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. బాధితుడికి జరిగిన నష్టానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా, నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా క్రషర్ మిల్లుకు రాకపోకలు సాగిస్తున్న టిప్పర్లను





నిలిపివేశారు. బాధితుడి కుటుంబాన్ని యాజమాన్యం ఆదుకోవాలని, తగిన ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.ప్రమాదం జరిగిన సమయంలో భద్రతా చర్యలు పాటించకపోవడం వల్లే ఈ ఘటన చోటుచేసుకుందని బాధితుడి కుటుంబ సభ్యులు ఆరోపించారు. ప్రమాదం అనంతరం కూడా క్రషర్ మిల్లు యాజమాన్యం తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, సరైన సమాధానం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్రంగా గాయపడిన కార్మికుడి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మెరుగైన వైద్యం అందించే బాధ్యత తీసుకోవాలని కోరారు.తీవ్రంగా గాయపడిన గిరి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని, మెరుగైన వైద్యం కోసం అయ్యే ఖర్చులను యాజమాన్యం భరించాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. అలాగే క్రషర్ మిల్లులో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అధికారులు పరిశీలించి, ప్రమాదానికి కారణాలను విచారించాలని కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఆందోళన కొనసాగిస్తామని కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపారు.

# మట్టి వినాయక విగ్రహాన్ని దర్శించుకున్న త్రిపురారం సర్పంచ్ భైరం లక్ష్మి కృష్ణ

**త్రిపురారం సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)**



మండల కేంద్రంలోని పదో వార్డులో మట్టి విగ్రహాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయటం ఎంతో అభినందనీయం మట్టి విగ్రహాలను పూజించడం వలన పర్యావరణానికి హాని తలపెట్ట నీయదు ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రోత్సహించి ప్రకృతిని కాపాడేందుకు తమ వంతు సహకారం అందించాలని కోరారు మన భక్తితో పాటు మన ప్రకృతిని కూడా కాపాడుకోవాలి పర్యావరణ హితమైన మట్టి వినాయకుని ప్రతిష్టించిన పదో వార్డు సభ్యులు నల్లగంటి శివం గారికి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో గురుస్వామి పాండు కాశయ్య ప్రశాంత్ అరవింద్ నవీన్ మహేష్ సైదులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యాసంస్థలు ఎన్ ఎస్ పి పోర్టల్ నమోదు చేయాలని సూచన

**ఆలేరు సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)**

విద్యా సంస్థలు చీప్రా పోర్టల్ లో నమోదు కావాలని కామన్ సర్వీస్ సెంటర్ నిర్వహకులు పటేల్ వంశి రెడ్డి అన్నారు. బీడీ కార్మికుల పిల్లల స్కాలర్షిప్ కోసం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ సహకరించాలి అన్నారు. ఒకసారి విద్యార్థి నమోదు చేసుకుంటే చదువు అయ్యేంత వరకు రెనివల్ చేసుకోగలరని తెలిపారు. చీప్రా పోర్టల్ లో ఇన్స్టిట్యూట్ రిజిస్ట్రేషన్ కి వెళ్లి నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి అకడమిక్ పిల్లలకు గుర్తు చేసి నమోదు అయ్యేలా అవకాశం కల్పించాలి. పేద విద్యార్థుల కోసం ఉన్న స్కాలర్షిప్ లను వినియోగం చేసుకునేలా ఆర్థిక భరోసా కల్పించాలని తెలిపారు. 1 వ తరగతి నుండిప్రా+ వరకు అన్ని విద్యా సంస్థలు ఈ విషయాన్ని గమనించాలని చెప్పారు.



# మాజీమంత్రి హరీష్ రావుకు సన్మానం

**ఆలేరు సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంకు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరడానికి వస్తున్న తరుణంలో ఆలేరు మండలం శర్బనాపురం గ్రామ మాజీ సర్పంచ్ సిరిగిరి అనిత విద్యాసాగర్ మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అంబాల హరీష్, మాజీ జెడ్పిటిసి బొట్ల పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# గౌస్‌కొండ లడ్డూకు భారీ ధర!

- రూ.3.56 లక్షలకు లడ్డూను దక్కించుకున్న వాకిటి లక్ష్మి జంగారెడ్డి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):**

మండలంలోని గౌస్‌కొండ గ్రామంలో శివసేన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలంపాట భక్తిశ్రద్ధల మధ్య ఉత్సాహభరితంగా సాగింది. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలంపాటలో గ్రామస్థులు, భక్తులు ఆసక్తిగా పాల్గొని వేలంపాటను ఉత్కంఠభరితంగా మార్చారు. ఈ వేలంపాటలో వాకిటి లక్ష్మి జంగారెడ్డి రూ.3,56,000లకు లడ్డూను దక్కించుకున్నారు. భారీ మొత్తానికి లడ్డూను సొంతం చేసుకోవడంతో గ్రామస్థులు ఆమెను అభినందించారు. భక్తి, ఐక్యత, సోదరభావానికి ప్రతీకగా ఇటువంటి కార్యక్రమాలు నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు. శివసేన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించింది. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలంపాటలో పెద్ద మొత్తంలో ధర పలకడం పట్ల నిర్వాహకులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు.



# అడ్లూరులో అంగరంగ వైభవంగా వినాయక చవితి వేడుకలు

- భక్తిశ్రద్ధలతో పూజలు..

యంగ్ స్టార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**నల్లగొండ సెప్టెంబర్ 20( ప్రజా జ్యోతి ప్రతినిధి)**

శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామంలో వినాయక చవితి "నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. యంగ్ స్టార్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్ట లక్ష్మీ వెంకట్ రెడ్డి, అన్నదాత జువాజీ జనార్దన్ ప్రమీల, యంగ్ స్టార్ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# వట్టిపోతున్న బోర్లు ఎండిపోతున్న వరి పైర్లు

- అడగంటిన చెరువులు నీటికోసం ట్యాంకుల వద్ద లైన్లు కట్టిన ప్రజలు
- కల్మెట్ తండాలో త్రాగు, సాగునీటి సమస్యలు
- పరిశీలించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లట్ల రఘు

**పాలకవీడు, సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):**

పాలకీడు మండలం కల్మెట్ తండా గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలు, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి







ఇబ్బందులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లట్ల రఘు ఆదివారం రోజున పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులతో ఆయన మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాగునీరు అందకపోవడంతో వరి పొలాలు పొట్ట దశలో ఎండిపోతున్నాయని, పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో తాగడానికి కూడా సరిపడా నీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వేసవితో పాటు ప్రస్తుత పరిస్థితుల్లో కూడా నీటి సమస్య కొనసాగడం ఆందోళనకరమని వారు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లట్ల రఘు మాట్లాడుతూ.. సాగర్ ఆయకట్టు చివర అయినా జాన్ పహాడ్ మేజర్ కాలువకి పూర్తి స్థాయిలో నీళ్లు రాక సాగు, త్రాగు నీళ్లకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్య తీరాలంటే కోమటి కుంట, జాన్ పహాడ్ చెరువులను సాగర్ నీటితో నిశిపితే కోమటికుంట, చెరువుతండా, జాన్ పహాడ్, కల్మెట్ తండా లకు సాగు, త్రాగు నీటి కొరత తీరే అవకాశం ఉన్నందున ఈ విషయాన్నీ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.

# ఆలేరులో ఘనంగా వినాయక నిమజ్జన శోభాయాత్ర





**ఆలేరు, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)**

ఆలేరు పట్టణంలోని పోచమ్మ తల్లి దేవాలయం వద్ద కొలువైన శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నిమజ్జన శోభాయాత్రను శ్రీ భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, గణపతి బప్పా మోరియా నినాదాలతో పట్టణ పురవీధులు మార్మోగాయి. యూత్ సభ్యులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొని శోభాయాత్రను నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన శోభాయాత్ర భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నృత్యాలు చేస్తూ సందడి చేశారు. అనంతరం గణనాథుడి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బోట్ల విశ్వేశ్వర్, సబ్బన్ సుభాష్, పాశీకంటి శ్రీనివాస్, బండ శ్రీనివాస్, దయ్యాల సిద్ధులు, గాడిపెల్లి కృష్ణమూర్తి, నరసింహులు, శీల వెంకటేష్, పిడిశెట్టి తిరుపతి, ఆడెపు రాములు, సబ్బన్ లక్ష్మీనారాయణ, శ్రీధర్, కుడికాల భాను ప్రసాద్, బండ అశ్వత్, సబ్బన్ నవీన్, సునీల్, శీల కార్తీక్, పాశీకంటి రోహన్ కుమార్, కుడికాల రాకేష్, సబ్బన్ గణవర్ధన్, ఆడెపు భరత్, బండ మనోజ్, నితిన్, శీల అఖిల్, పాశీకంటి దీక్షిత్, సబ్బన్ సాయి రిషబ్, ఆడెపు సంధ్య, శ్వేత, కుడికాల నందిని, ఆడెపు శ్వేత, నందిని, సబ్బన్ చిన్మయి తన్వి, దయ్యాల చైత్ర, శీల జగదీష్, లవ, కుశల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యానగర్ వినాయకుడి వద్ద ఘనంగా అన్నదాన కార్యక్రమం

## - భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి వేడుకలు నిర్వహించాలి..

## - మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుమ్ముల మోహన్ రెడ్డి

**నల్లగొండ, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** గణేష్ నవరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించుకోవాలని నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని 47వ డివిజన్ విద్యానగర్ కాలనీ పార్కులో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, స్థానిక కార్పొరేటర్ అబ్బగోని రమేష్ గౌడ్‌కవిత దంపతులు ఏర్పాటు చేసిన అన్నదాన వితరణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. గణేష్ మండపాల వద్ద మన సంస్కృతి, సంప్రదాయాలను చాటే విధంగా ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించే సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని కోరారు. నిమజ్జనానికి సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని



తెలిపారు. అన్నదాన కార్యక్రమం ద్వారా భక్తులకు సేవ చేయడం అభినందనీయమని పేర్కొంటూ, గణేష్ ఉత్సవాలను అందరూ సమష్టిగా, సోదరభావంతో జరుపుకోవాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ కే. శివరామ రెడ్డి, టూ టౌన్ ఎస్సై సైదా బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, కాలనీవాసులు పంతులు శ్రీనివాస్, వీరారెడ్డి, భూపాల్ రెడ్డి, ఉదయ్ కుమార్, పద్మ గోవిందమ్మ, వేణు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కొలువుల కోసం యువతకు ఉచిత శిక్షణ..

## - 2,250 మంది హాజరు.. ప్రతిభ ఆధారంగా 500 మంది ఎంపిక..

## - నల్లగొండ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో...

## ఉచిత పోలీస్ ఎస్సై, కానిస్టేబుల్ శిక్షణకు యువత ఉత్సాహం..

## - పోలీస్ ఉద్యోగమే లక్ష్యం.. ఉచిత శిక్షణకు భారీ స్పందన..







**నల్లగొండ, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** పోలీస్ శాఖలో ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ, యువకులకు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ అందిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఇందులో భాగంగా ఆదివారం నిర్వహించిన ప్రిలిమినరీ స్క్రీనింగ్ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 2,250 మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన అర్హులైన 500 మంది అభ్యర్థులను ఎంపిక చేసి నల్లగొండ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో ఉచిత శిక్షణ అందించనున్నారు.

### ఉద్యోగ సాధనకు సరైన మార్గదర్శకత్వం

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న నిరుద్యోగ యువతకు సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన శిక్షణ అందించాలనే ఉద్దేశంతో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని బాధ్యతగా తీసుకుని క్రమశిక్షణతో శిక్షణకు హాజరు కావాలని సూచించారు. పట్టుదలతో చదువుతూ శారీరక దృఢత్వంపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.

### నాణ్యమైన శిక్షణకు ప్రాధాన్యం

శిక్షణ సమయంలో ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించిన అంశాలతో పాటు సబ్జెక్ట్ నిపుణులతో బోధన, పరీక్షల విధానంపై అవగాహన, మోడల్ టెస్టులు, సందేహాల నివృత్తి, శారీరక దారుఢ్యానికి అవసరమైన మార్గదర్శకత్వం అందించేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. పోలీస్ ఉద్యోగం కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశం అని అన్నారు.

### పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి

నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ అందిస్తున్న ఉచిత శిక్షణ అవకాశాన్ని ఎంపికైన 500 మంది అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమతో శిక్షణ పొందుతూ పోలీస్ ఉద్యోగాలు సాధించాలని సూచించారు.

# రైతులకు కరెంటు ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం!

## - నాణ్యమైన విద్యుత్ ఇవ్వకపోతే జాతీయ రహదారులు స్తంభింపజేస్తాం

## - మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హెచ్చరిక

**నడిగూడెం, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి:**

రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు. నడిగూడెం మండలం కరివిరాల గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్ కోతలకు నిరసనగా రైతులతో కలిసి ఆయన ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. వ్యవసాయానికి సరిపడా నాణ్యమైన విద్యుత్ అందక బోర్లు, బావుల కింద సాగు చేస్తున్న రైతుల పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం సమస్య పరిష్కారంపై తగిన దృష్టి సారించడం లేదని విమర్శించారు.విద్యుత్ సమస్యకు అధికారులను బాధ్యులను చేస్తూ ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి వ్యవసాయానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు."రైతులు కన్నీరు పెడుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. దున్నపోతు మీద వర్షం పడ్డట్టుగా ప్రభుత్వ తీరు ఉంది" అంటూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.అలాగే 22ఏ పేరుతో వ్యవసాయ భూముల సమస్యలను మరింత జటిలం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టకుండా రైతుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులకు వెంటనే నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని మల్లయ్య యాదవ్ హెచ్చరించారు. అవసరమైతే జాతీయ రహదారులను స్తంభింపజేయడంతో పాటు విద్యుత్ సబ్‌స్టేషన్ల ముట్టడి చేపడతామని స్పష్టం చేశారు. రైతుల పక్షాన తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.పాల్గొన్న నాయకులుఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి, మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతల ఆంజనేయులు, గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి, కరివిరాల సర్పంచ్ మారోజు పార్వతమ్మ, మాజీ జడ్పీటీసీ ఉపేందర్, విద్యార్థి విభాగం నాయకుడు వీరబాబు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ మెంబర్లు, మాజీ సర్పంచులు, నాయకులు కలకొండ ఉపేందర్ గార్లపాటి కల్ రెడ్డి, గంజి కళావతి రాంరెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత నిమజ్జనానికి పటిష్ట భద్రత ఏర్పాట్లు..

## - జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్- గజ ఈతగాళ్లు రెస్క్యూ సిబ్బంది క్రేన్ల ఏర్పాటు..- ప్రమాదకర ప్రాంతాల్లో ప్రత్యేక ని ఘా..

## - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

## - భక్తుల, నిర్వాహకులు భద్రతా నిబంధనలు పాటించాలి..

## - అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: కలెక్టర్, ఎస్పీ









**నల్గొండ, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):**

వినాయక నిమజ్జనం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. ఆదివారం దేవరకొండ మండలం కొమ్ముతండాలోని భీమనపల్లి చెరువు వద్ద జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. చెరువు వద్ద లైటింగ్, గజ ఈతగాళ్లు, క్రేన్లు, తాగునీరు, ప్రథమ చికిత్స వంటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని, విగ్రహాల నిమజ్జనం అనంతరం చెత్తను వెంటనే తొలగించి ప్రత్యేక డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు చేపట్టాలని, ప్రమాదాలు జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. నిమజ్జనానికి వచ్చే భక్తులు, నిర్వాహకుల భద్రత కోసం పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గజ ఈతగాళ్లు, రెస్క్యూ సిబ్బంది, అవసరమైన చోట క్రేన్లు అందుబాటులో ఉంచడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, బారికేడ్లు, ప్రమాదకర ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పోలీస్ శాఖ సూచించే భద్రతా నిబంధనలను భక్తులు, నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ సబ్‌కలెక్టర్ కరోలిన్ చింగ్ థియాన్ మావి, డీఎస్పీ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంతనూరు నారాయణరావుకు కంచర్ల ఘన నివాళి..

## ఉద్యమ స్ఫూర్తికి కన్నీటి వీడ్కోలు..

**నల్లగొండ సెప్టెంబర్ 20,(ప్రజా జ్యోతి):**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, కవి, రచయిత సంతనూరు నారాయణరావు ఆకస్మిక మృతికి నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం సాయంత్రం గడియారం సెంటర్‌లోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యం సహకరించకపోయినా తెలంగాణపై ఉన్న మమకారంతో ప్రతి కార్యక్రమంలో నారాయణరావు ముందుండేవారని తెలిపారు. కవిగా, రచయితగా ఆదరణ పొందిన ఆయన మృతి తెలంగాణ ఉద్యమకారులను కలచివేసిందన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ మాజీ చైర్మన్ గుండు వెంకటేశ్వర్లు, ఏఎంసీ మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, బక్క పిచ్చయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వేణు సంకోజు, నగర పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, బండారు శంకర్, సాగర్ల సత్తయ్య, మెరెడ్డి యాదగిరిరెడ్డితో పాటు పలువురు తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.





# ఎండిన వరి పొలాలపై ప్రభుత్వమే సమాధానం చెప్పాలి..

## - రైతులకు నీళ్లు, 24 గంటల విద్యుత్ అందించాలి..

## - మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి - ఎండిన పొలాలను పరిశీలన...

## రైతులకు అండగా ఉంటామన్న జగదీశ్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి.





**నల్లగొండ సెప్టెంబర్ 20,(ప్రజా జ్యోతి):**

కనగల్ మండలం తెలకంటిగూడెం గ్రామంలో ఎండిపోయిన వరి పంట పొలాలను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. రైతులు భైరగోని పెద్ద లింగయ్య, యాదయ్యలతో కలిసి ఎండిన పొలంలోనే కూర్చొని పంటల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ధైర్యం చెప్పిన అనంతరం జగదీశ్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు..అనంతరం పంట పొలాల సమీపంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సందర్శించి లాగ్‌బుక్‌ను పరిశీలించారు. సంబంధిత అధికారులతో విద్యుత్ సరఫరాపై వివరాలు తెలుసుకున్నారు.

**రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానిది నేరపూరిత చర్య: జగదీశ్‌రెడ్డి**

రైతులకు సరిపడా నీరు, 24 గంటల విద్యుత్ వెంటనే అందించాలని, లేకుంటే రైతుల పక్షాన పోరాటానికి బీఆర్ఎస్ సిద్ధంగా ఉంటుందని జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇందులో రాజకీయాలు కాకుండా రైతులకు సమాధానం కావాలని అన్నారు.

**పంటలు ఎండిపోవడంపై ప్రభుత్వం స్పందించాలి: భూపాల్‌రెడ్డి**

మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలకంటిగూడెం గ్రామంలో ఎండిన వరి పొలాలను పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకున్నామని తెలిపారు. పంటలు ఎండిపోవడానికి గల కారణాలను ప్రభుత్వం పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. నీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రేగట్ట మల్లికార్జున్‌రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఎంపీపీ ఎస్‌కే కరీం పాషా, పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి గ్రామ పంచాయతీకి ఐదు లక్షలు విడుదల చేయాలి..

## - తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి

**నల్గొండ సెప్టెంబర్ 20,(ప్రజా జ్యోతి):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా మైనర్ గ్రామ పంచాయతీలకు 5 లక్షలు, మేజర్ గ్రామ పంచాయతీలకు 10 లక్షలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని ఎస్ బి ఆర్ గార్డెన్ లో సర్పంచుల సంఘం జిల్లా కన్వీనర్ బెజ్జం సైదులు (సాయి ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా సర్పంచుల చైతన్య సదస్సుకు సత్యనారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పంచాయతీరాజ్ సంస్థల మనుగడను అధికారుల పెత్తనానికి ప్రాధాన్యతనిస్తున్న తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 ను రద్దు చేయాలని కోరారు. అదేవిధంగా 2 73 వ రాజ్యాంగ సవరణలు చట్టంలోని 243, 11 వ షెడ్యూల్ లో ఉన్న 20 అధికారముల ను విధులు, నిధులని యథాతథంగా బదలాయించాలన్నారు.గత రెండు సంవత్సరాల నుంచి ఇసరల్ ఫండ్ బకాయిలు దాదాపు 500 కోట్లు వెంటనే విడుదల చేసి 15వ ఆర్థిక సంఘం క్రింద కేంద్రం నుంచి తెలంగాణకు రావలసిన 1090 కోట్ల బకాయిలు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసి తెలంగాణ ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్లు 2,979 కోట్లు పెండింగ్ బకాయిలు విడుదల చేయాలన్నారు.సర్పంచుల సంఘం జిల్లా కన్వీనర్ బెజ్జం సైదులు సాయి మాట్లాడుతూ ఉప సర్పంచుల చెక్ పవర్ రద్దు చేసి ఉమ్మడి రాష్ట్రంలో అమలు చేసిన విధంగా పంచాయతీ విద్యుత్ బిల్లులు ప్రభుత్వమే చెల్లించాలన్నారు.గ్రామ పంచాయితీ స్థానిక సెస్లను, స్టాంపు డ్యూటీలను సీనరేజ్, మైనింగ్ పన్నులను నేరుగా గ్రాను పంచాయితీ ఖాతాకు జను వేయాలని కోరారు. నూతనంగా ఏర్పర్ల గ్రామ పంచాయితీలను రెవెన్యూ గ్రామ పంచాయితీల పరిధిగా నిర్ణయించి తాండ గ్రామ పంచాయితీలకు జీపీ భవనాలను రోడ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని



కోరారు..విబిజీరాంజ్ కేంద్ర ప్రభుత్వం కేటాయించే బడ్జెట్ ను నేరుగా గ్రామ పంచాయతీ అకౌంట్ లో జమచేయాలన్నారు. ఈ సదస్సులో సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి,రాష్ట్ర పంచాయతిరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్దార్థ, రాష్ట్ర కార్యదర్శి మంది పల్లి వెంకట్, మహబూబ్నగర్ జిల్లా కన్వీనర్ బత్తుల వెంకట్రాములు గౌడ్, అశోక్ రావు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# సంజయ్ కాలనీలో శ్రీ గణనాథుడిని దర్శించుకున్న బిఆర్ఎస్ నాయకుడు వడ్త్య రమేష్ నాయక్

## - ఘనంగా సన్మానించిన ఉత్సవ కమిటీ సభ్యులు

## - రమేష్ నాయక్ ఆధ్వర్యంలో మహా అన్నదానం





**దేవరకొండ, సెప్టెంబర్ 20, (ప్రజా జ్యోతి) :**

దేవరకొండ టౌన్ 17వ వార్డు సంజయ్ కాలనీలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొలువైన శ్రీ గణనాథుడిని బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వడ్త్య రమేష్ నాయక్ ఆదివారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఉత్సవ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరిపై ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం వడ్త్య రమేష్ నాయక్ ని గణనాథుని ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి, స్వామివారి జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్ నాయక్



ఆధ్వర్యంలో కాలనీలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదానంలో స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో సంజయ్ కాలనీ యువకులు, కాలనీ పెద్దలు మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం.. డిజే సౌండ్ అనుమతి లేదు

## - నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు కేసులు నమోదు చేస్తాం

## - ఎస్ ఐ బండి.సాయి ప్రశాంత్

**హాలియా,సెప్టెంబర్20(ప్రజా జ్యోతి)**

గణేష్ నిమజ్జనం సందర్భంగా ప్రజలు శాంతి భద్రతలు కాపాడడం వల్ల కాలుష్యాన్ని నియంత్రించడం లక్ష్యంగా హాలియా పోలీస్ ముందస్తు చర్యలు చేపడుతోంది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు హాలియా పట్టణం అలాగే అనుముల మండల పరిధిలో గణేష్ నిమజ్జనం ఊరేగింపుల్లో డిజె సౌండ్ సిస్టం వినియోగానికి ఎటువంటి అనుమతి ఇవ్వడం లేదని హాలియా ఎస్ ఐ సాయి ప్రశాంత్ స్పష్టం చేశారు. ఉన్నత న్యాయస్థానాలు కూడా ఇతరులకు తీవ్ర శబ్ద కాలుష్యం కలిగించడం అనుమతించరాదని స్పష్టం చేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో గణేష్ ఉత్సవాల నిర్వాహకులు డీజే ఆపరేటర్లు పోలీసుల సూచనలు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్ ఐ సూచించారు. అనుమతులు లేకుండా డీజే వినియోగించడం అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బంది కలిగించడం లేదా పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించడం జరిగితే సంబంధిత నిర్వాహకులు డీజే ఆపరేటర్ల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు. మండల పట్టణ ప్రజలు గణేష్ ఉత్సవాల నిర్వాహకులు ఊరేగింపుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఏర్పడకుండా నిర్వాహకులు స్వచ్ఛంద సేవకులను ఏర్పాటు చేసుకోవాలి విద్యుత్ వైర్లు ట్రాఫిక్ అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మద్యం సేవించి ఊరేగింపుల్లో పాల్గొనడం ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించడం పోలీసులతో వాగ్వాదానికి దిగడం వంటి చర్యలకు దూరంగా ఉండాలి ఎవరైనా అనుమానస్పద వ్యక్తి,వస్తువు, అవాంఛనీయ పరిస్థితి కనిపిస్తే సమీప పోలీస్ లకు సమాచారం అందించి నిబంధనలను పాటించి నిమజ్జన కార్యక్రమాన్ని



ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించాలని ఎస్ ఐ విజ్ఞప్తి చేశారు. అధిక శబ్దాల వల్ల మరణాలు సంభవించే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్న డీజే లపై నిషేధం విధించిన మండపాల నిర్వహకుల తీరు మారడం లేదు. ఒకరికంటే మరొకరు పోటీగా డీజే లను తీసుకువస్తున్నారు. కొంతమంది అయితే ఏకంగా ఇతర రాష్ట్రాల నుంచి సైతం డీజీలను తీసుకువస్తూ వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

# విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉన్నా కరెంట్ కోతలేంటి?

## - ప్రభుత్వ తీరుపై మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తీవ్ర ఆగ్రహం

**దేవరకొండ, సెప్టెంబర్ 20, (ప్రజా జ్యోతి) :**



రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి చేసే పూర్తి అవకాశం ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం కృత్రిమ కరెంట్ కోతలు సృష్టిస్తూ రైతాంగాన్ని అగచాట్ల పాలు చేస్తోందని మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్లక్ష్య పూరిత విధానాల వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మండిపడ్డారు.

### రవీంద్ర కుమార్ లేవనెత్తిన ముఖ్యమైన అంశాలు:

### ఉచిత కరెంట్‌కు మంగళం:

గత ప్రభుత్వంలో రైతులకు అందిన 24 గంటల ఉచిత విద్యుత్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అభాసుపాలు చేసిందని విమర్శించారు. ప్రస్తుతం గ్రామాల్లో 6 నుండి 7 గంటల పాటు కరెంట్ కోతలు విధిస్తూ సాగును సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని ఆరోపించారు.

### నీళ్లున్నా ఆన్ చేయని లిఫ్టులు:

జలాశయాల్లో తగినంత సాగునీరు అందుబాటులో ఉన్నప్పటికీ, ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను ఆన్ చేయడం లేదని మండిపడ్డారు. నీళ్లున్నా పంటలకు నీరందించలేని చేతగాని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు.

### రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు:

ప్రకృతి వైపరీత్యమైన “ఎల్ నినో“ కంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనే తెలంగాణ రైతులకు అత్యంత ప్రమాదకరంగా మారిందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. పంటలు ఎండిపోతుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటోందని, కరెంట్, సాగునీటి కొరతపై తక్షణమే ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

# మహాసభలను జయప్రదం చేయాలి

**గరిడేపల్లి,సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):**

ఖమ్మంలో ఈ నెల 28,29,30 తేదీల్లో నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీ య మహాసభలను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ డివిజన్ కార్యదర్శి మేకల కనకారావు పిలుపునిచ్చారు. వెలిదండ గ్రామంలో మహాసభల గోడపత్రిక లను ఆవిష్కరించి మాట్లాడారు. రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలని, యూరియా యాప్‌ను రద్దు చేసి రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ రుణాల మాఫీకి ప్రాధాన్యం ఇస్తున్న కేంద్రం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసిన రైతు బీమాను వెంటనే పునరుద్ధరిం చాలని కోరారు. మహాసభలకు రైతులు,కూలీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సంఘం గ్రామ కార్యదర్శి చిన్నగాని పెద్ద సాంబయ్య, నాయకులు తాళ్లూరి చిన్న సూర్యం,చెనగాని లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

